నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 16 మే 2023



ఆటలో గెలుపు ఓటములు సహజం

హన్వాడ : ఆటలో గెలుపు ఓటములు సహజమని ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి అన్నారు. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం సీఎం క్రీడలు ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి తోపాటు మండల నాయకులు అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి సోదర భావానికి ప్రతి కలని అన్నారు తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తారని అన్నారు. గెలుపు ఓటములు సహజమని ప్రతిభ కనబరచడం క్రీడాకారుల లక్షణమని అన్నారు ఈ క్రీడలు మూడు రోజులపాటు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్, రైతు సమితి జిల్లా డైరెక్టర్ కొండా లక్ష్మయ్య ,మండల నాయకులు అధికారులు డీఆర్డిఏ పీడీ యాదయ్య, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, ప్రజాప్రతినిధులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆడకూతుర్ల వివాహాలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సహాయం

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలోని మంగలి శివకృష్ణ కూతురు పూజిత వివాహానికి, సున్నపు మల్లయ్య కూతురు మహేశ్వరి వివాహానికి 10,000/- రూపాయలు అభిమన్యు రెడ్డి అందజేశారు. అదేవిధంగా సింధం శ్యామలమ్మ కూతురు నందిని వివాహానికి యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని అందించిన యువనాయకులు యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో రాజాపూర్ సర్పంచ్ కప్పేరి బచ్చిరెడ్డి, ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, వనపర్తినరహరి, డైరెక్టర్ అల్లే తిరుపతయ్య, పార్టీ మండల్ ఉపాధ్యక్షులు రచమల్ల యాదగిరి, అచ్చయ్య, సత్తయ్య శ్రీకృష్ణ, విజయ్, అభిమన్యు యువసేన ఉపాధ్యక్షుడు సున్నపు శ్రీనివాస్, నజీమ్, నవీన్, పార్వతమ్మ, జంగయ్య నాయకులు, యువసేన నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో జోష్

- కాంగ్రెస్‌కు జీవకల
- బిత్తరపోయిన బీజేపీ
- బీఆర్ఎస్ శ్రేణుల అలర్టు
- లౌకిక వాదుల హర్షం
- స్వతంత్ర అభ్యర్థులు ఎన్ఆర్ఐలు పెంచిన దూకుడు



కర్నాటక ప్రజలు ఇచ్చిన తీర్పుతో పాలమూరు జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. అక్కడి మాదిరిగానే తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధిస్తోందని నాయకులు ప్రసంగాలు మొదలు పెట్టారు. కర్నాటకలో విజయం సాధిస్తే... ఆరాష్టానికి అతిసమీపంలో ఉన్న పాలమూరులో విజయోత్సవ ర్యాలీలు చేశారు. ఫలితాలను చూసి బీజేపీ నాయకులు బిత్తర పోయారు. అధికార బీఆర్ఎస్ నాయకులు అనూహ్య ఫలితాలతో అలర్టు అయ్యారు. ఇక ప్రజాసామ్య పరిరక్షకులు, వామపక్ష వాదులు మతతత్వ బీజేపీ ఓటమితో హర్షం వ్యక్త చేశారు.స్వతంత్ర్య అభ్యర్థులుగా ఉండి ఎన్నికల రంగంలో ఉండాలని తలపిస్తున్న నాయకులు ఇక కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడానికి సిద్ధమైయ్యారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కర్నాటక పాలమూరుకు అతిసమీపంలో ఉన్న రాష్ట్రం. రాజకీయ పరిణామాలు ఏ ఒక్క రాష్ట్రంలో మారినా దాని ప్రభావం రెండో రాష్ట్రం మీద ఉంటుంది. అయితే కర్ణాకటలో బీజేపీ ఓటమి పాలుకావడంతో ఇక్కడ పార్టీలపై తీవ్ర ప్రభావం పడుతుందని పలువురు విశ్లేషిస్తున్నారు. మొన్నటి వరకు బీజేపీ కర్ణాకటలో గెలిచి తెలంగాణలో పాగా వేయాలని చూసింది. కానీ వీరి ఎత్తుగడకు దెబ్బపడింది.ఇక మిగిలిన బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీలు పాలమూరులో రాజకీయంగా నిలదొక్కుకోవడానికి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరో ఆరు నెలలలో ఎన్నికలు రానున్నాయి. దీంతో ఇప్పటికే రాజకీయ పార్టీలు అన్నీ అయా పార్టీల అస్త్రాలతో సిద్దమైయ్యారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 12 బీఆర్ఎస్ గెలవగా కొల్లాపూర్ నుంచి బీరం హర్షవర్ధన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి గెలిచారు.ఆతర్వాత అతను సైతం టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ 14 నియోజవర్గాలోనూ...పాగా వేయాలనే పట్టుదలతో ఉన్నారు. కర్ణాకటలో బీజేపి ఓడిపోయిన సంతోషం కంటే ఇక్కడ రెండో స్థానంలో ఉంటున్న కాంగ్రెస్ గెలిచిందన్న బాద ఉన్నది.అందుకే కర్ణాటక ఫలితాలు ఇక్కడ రాకుండా బీఆర్ఎస్ నాయకలు అలర్టు అవుతున్నారు. ఇక కాంగ్రెస్ శ్రేణులు మాత్రం తగ్గేదే లేదంటూ.. దూకుడు పెంచారు. మొన్నటి వరకు ఏ పార్టీలో చేరాలో అన్న ఆలోచనలో ఉన్న కొంత మంది ప్రముఖులు ఇక కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేష్‌రెడ్డి, ప్రముఖ ఎన్ఆర్ఐ ఐక్యతా పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న కాంగ్రెస్‌లో చేరడానికి రంగం సిద్ధంగా చేసుకున్నట్లు తెలుస్తోంది.

ఇక మతత్వ విధానాలను వ్యతిరేకిస్తున్న సీపీఐ(ఎం),సీపీఐ,బీఎస్పీ,సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ వంటి పార్టీలు బీజేపీకి చెక్ పెట్టాలనన్న యోచనలో ఉన్నారు. కర్ణాటకలో మారిన రాజకీయ పరిణామాలను నిషితంగా పరిశీలిస్తున్నారు.బీజేపీ ఓటమి పాలు కాగానే వీరంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. మనుధర్మ పాలన తెచ్చి సామాజిక అసమానతలను పెంచే బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాలన్న యోచనలో లౌకిక పార్టీలున్నాయి.

స్వతంత్రులకు గ్రీన్ సిగ్నల్

ఉమ్మడి జిల్లాలో అనేక మంది ఊగిసలాటలో ఉండి ఏ రాజకీయ పార్టీలో చేరాలోనన్న ఊగిసలాటలో ఉన్నవారంతా కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమౌతున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నుంచి ఎనిమిది నెలలుగా ఐక్యత పౌండేషన్ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు వచ్చే జూన్ 2న కండువా కప్పుకోవడానికి సిద్ధం మౌతున్నారు. ఇంకా ఉమ్మడి జిల్లాలో ఎటూ తేల్చుకోలేని అనేక మంది నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

సఫీగా సాగిన సర్వసభ్య సమావేశం

బాలానగర్ : గ్రామాలలో ఉన్న సమస్యలు ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం లో అధికారులదృష్టికి ఎంపీటీసీలు సర్పంచులు అధికారుల దృష్టికి తెస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అంచనా ప్రతి సమావేశంలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదని ఆయా గ్రామాల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కమల అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యా అనంతరం తమకు పని ఉండటంతో వెళ్లిపోయిన అనంతరం సర్వసభ్య సమావేశం యధావిధిగా కొనసాగింది ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశం ఏ ఒక్క సమస్య పరిష్కారం కావటం లేదని ఉడీత్యాల గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్. గోపి నాయక్. తిరుపతి నాయక్ అన్నారు. గత సర్వసభ్య సమావేశంలో సమస్యలు దృష్టికి తెచ్చిన అధికారులు పట్టించుకోకపోవడంతో సమస్యలు పరిష్కారం కాని సర్వసభ్య సమావేశాలు ఎందుకని వారు అన్నారు. ఇలాంటి సర్వసభ్య సమావేశాలు ఎందుకు నిర్వహిస్తారు దేనికోసం నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించారు. ఈ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ జర్పుల కళ్యాణి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకట చారి, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని,తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కృష్ణారావు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ బావజాలం పెంపొందింప చేసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దేశవ్యాప్తంగా మత చాందస వాదం పెచ్చరిల్లిపోతున్న తరుణంలో విద్యార్థులు శాస్త్రీయ బావజాలం పెంపొందింప చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. భారత విద్యార్థి ఫేడరేషన్ ఆద్వర్యంలో జరిగే మూడు రోజుల శిక్షణా తరగతులను జిల్లా కేంద్రంలోని ఆదర్శ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భరత్ జెండావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ... ఈ దేశంలో బీజేపీ, ఆర్ ఎస్ఎస్ మూకల దాడులు పెరిగిపోతున్నాయని ఆయన మండిపడ్డారు. కర్ణాటకతో మొదలయ్యినా బీజేపీ ఓటమి వచ్చే పార్లమెంటు ఎన్నికల వరకు ఉంటుందన్నారు. మనుధర్మ శాస్త్రం ముసుగులో డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశంలో నుంచి తొలగించడం దారుణమన్నారు. డార్విన్ సిద్ధం వచ్చిన తర్వాతనే ప్రపంచ వ్యాప్తంగా అనేక పరిశోధనలు జరిగాయన్నారు. దీంతో దేశ విపత్తులు తొలిగేలా పరిశోదనలు చేశారని గుర్తు చేశారు. ఇప్పటికైనా డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం మానుకొని ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని ఆయన కోరారు.

జాతీయకరాటే టోర్నీలో డ్రాగన్ షోటోకాన్ కు పతకాలు

మహబూబ్ నగర్ : హైదరాబాద్ లోని టోలిచౌకిలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి ఓపెన్ కరాటే కుంగ్ ఫూ చాంపి యన్ షిప్ లో జిల్లాకు చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థులు పతకాలు సాధించినట్లు అర్బన్ అధ్యక్షుడు. ఎంఎస్ కేడీప ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కే.మోసీన్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినందించారు. ఈ సందర్భంగా మోసిన్ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే టోర్నీ కుమితే విభాగంలో మనోవికాస్, సంయుక్త, ఫలక్ పఠాన్, రాకేష్, అభిలాష్ బంగారు పతకాలు, రోహిత్, రాహుల్ రజత పతకాలు, ఆరిఫ్, ధీరజ్, విశ్వక్ సాయిగౌడ్, విజయ్ దేవిన్, వంశీకృష్ణ, సాయితేజ, గాయత్రి కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. అండర్-11 విభాగం కుమితేలో ఫలక్ పఠాన్, అండర్-15 విభాగం కుమితేలో అభిలాష్ గ్రాండ్ చాంపియన్ షిప్ లు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్ రాజు, రాఘవేంద్ర, కర్నాకర్, కె.నీల్య, రమేశ్. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ కృషి

మహబూబ్ నగర్ : ప్రజల సమస్యలు పరిష్కారానికై పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటు ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 18 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై సంబంధిత పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ రాములు, ఏ ఆర్ అదనపుఎస్పీ సురేష్ కుమార్ సీసీ.ఎస్ డీఎస్పీ లక్ష్మణ్ పాల్గున్నారు.

డబల్ బెడ్ రూమ్‌ల ఎంపికలో వివక్ష ఎందుకు

- టీడబ్ల్యు జెఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : మహబూబ్నగర్ పట్టణంలో నిర్మించిన రెండు పడకల గదుల పంపిణీలో వివక్ష చూపుతున్నారు. కొంతమంది మీడియా మిత్రులు మంత్రిని పక్క దారి పట్టిస్తున్నారు. నాడు పాదయాత్ర వద్దని బతిమాలిన మీడియా ప్రతినిధులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యుల పేర్లను ఇండ్ల లిస్టులో చేర్చడంలో వివక్ష చూపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ మండిపడ్డారు. 8 నెలల క్రితం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాలమూరు నుండి ప్రగతి భవన్ పాదయాత్ర కోసం నిర్ణయం తీసుకుంటే మంత్రి శ్రీనివాస్ గౌడ్ అనుమతితో మీడియా ప్రతినిధులు కొందరు వచ్చి పాదయాత్ర విరమింప చేసుకుంటే జర్నలిస్టులకు ఇండ్లు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటానని చెప్పారు. ఇప్పటికైనా మంత్రి కలగజేసుకొని డీపీఆర్ఓ చేత నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసుకొని ఇండ్లను పంపిణీ చేయాలని ఆయన సూచించారు.

పాఠశాల భవన పునర్నిర్మాణానికి భూమి పూజ

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తాడూరు మండలం నెల్లికుదురు గ్రామంలోని శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల స్థానంలో నూతన భవన నిర్మాణానికి నాగర్కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. తన సొంత నిధుల నుండి 50 లక్షలు విడుదల చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మనకు ఎన్ని ఆస్తులు ఉన్నా విద్య లేనిదే సంపూర్ణమైన బలం చేకూ రాలని ఆయన అభిప్రా యపడ్డారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాంశాలల భవన నిర్మా ణాలు పూర్తి చేస్తే బడుగు బల హీన వర్గాల వారికి నాణ్యమైన విద్య అందుతుందని అభిప్రా యపడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి ప్రధాన ఉపాధ్యా యురాలు జ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



బాలానగర్ : రైతులు రవి సీజన్లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల వద్దనే వడ్లను తెచ్చి అమ్ముకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి శివారులో రైతు వేదిక భవనం వేదిక భవనం వద్ద గల ఐకేపీ ఏర్పాటు చేసిన రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు మధ్య దళారులకు అమ్మి మోసపోకండి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వానికి అన్ని తమ డబ్బులను నేరుగా తమ ఖాతాలోనే జమవుతాయని ఇదండీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం కి వడ్లు తెచ్చి అమ్ముకోవాల్సిందిగా రైతులను సూచించారు.ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని ఎంపీపీ కమల,జీడ్పీటీసీ కళ్యాణి జీసీసీ చైర్మన్ వాళ్లే నాయక్ ,రాష్ట్ర గిరిజన నాయకుడు లక్ష్మణ్ నాయక్, రైతు సమన్వయ కమిటీ గోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్, ఎంపీటీసీ స్నేహలత,తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కృష్ణారావు, ఏపీఎం నాగరాజు, ఏపీవో రాజశేఖరరడ్డి ,సర్పంచులు ఎంపీటీసీలు హాజరయ్యారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



బాలానగర్ : క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొంచుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం సీఎం కప్పు క్రీడాలను లక్ష్మారెడ్డి ప్రారంభించారు. 18 సంవత్సరాల నుండి 36 సంవత్సరాలు లోపు వయసు గల యువతీ యువకులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రయోగాత్మక కార్యక్రమాన్ని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు క్రీడాకారులకు సీఎం కప్పులను అందజేయడం జరుగుతుందన్నారు. బాలానగర్ మండల కేంద్రంలోని నందారం వెళ్లే దారిలో క్రీడా ప్రాంగణంలో వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించామన్నారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు క్రీడాకారులు పాల్గొన్నారు.

అర్హులకు కళ్యాణ లక్ష్మి చెక్కులంజేత



బాలానగర్ : అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి .షాదీ ముబారక్ చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి 86 చెక్కులను పంపిణీ చేశారు. మండల తహసీల్దార్ ప్రొసీటింగ్ లిస్టు ప్రకారం మండలంలోని 37 గ్రామపంచాయతీలలో 86 మందికి మంజూరైనట్లు మండల తహసిల్దార్ శ్రీనివాస్ ఎమ్మెల్యే దిష్టికి తీగ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం ముందు అర్హులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల జెడ్పిటిసి కళ్యాణి, జీసీసీ చైర్మన్ వాళ్లే నాయక్ రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు జరుపల లక్ష్మణ్ నాయక్,టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు. మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని. ఎంపీడీవో కృష్ణారావు. మోతీగనాపూర్ ఎంపిటిసి మనోజ్ఞ, ప్రతాపరెడ్డి పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైస్ మిల్లును అధికారుల తనిఖీ



హన్వాడ : మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామ సమీపంలో ఉన్న రైస్ మిల్లును సోమవారం జిల్లా అధికారులు ఎన్ఫోర్స్మెంట్ ఆదిత్య బాల ప్రసాద్ సివిల్ సప్లై అధికారులు బాలరాజ్ తహసీల్దార్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. వరి కొనుగోలు లో రైతుల నుండి అనేక ఫిర్యాదులు రావడంతో అధికారులు తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వరి కొనుగోలు చేయాలని సూచించారు. 40 కిలోల బస్తాకు మూడు కిలోలు తొలగిస్తున్న ఆరోపణతో అధికారులు తనిఖీ చేశారు. అక్రమాలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సాధిక్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాశీ విశ్వేశ్వర శ్రీరామలింగేశ్వరలో నిర్మాణ పూజ

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రం న్యూమోతీనగర్ లోని శ్రీవర్ణగిరి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఏకాదశి సందర్భంగా భక్తిశ్రద్ధలతో సోమవారం శ్రీకాశీ విశ్వేశ్వర శ్రీరామలింగేశ్వర దేవస్థానం నిర్మాణం (కడప) పూజ నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఎస్.ప్రభాకర్ మాట్లాడుతూ కాశీ నుంచి జలం, రామేశ్వరం నుంచి ఇసుకతోపాటు 22 బావుల నీళ్ల, రుద్రాక్షలు తీసుకొచ్చి శివాలయం నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. వెంకటేశ్వరశర్మ వేదమంత్రాలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో యాదగిరి. రాములు, నాగేశ్, శేఖర్, వీరేష్ పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం: కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ అధికారులతో అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా భూములకు సంబంధించిన ఫిర్యాదులపై సంబ ంధిత తహ సీల్దారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ద్వారా ఫిర్యాదు దారుల సమక్షంలోనే మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కొంతమంది ఫిర్యాదు దారులు వారి సమస్యల పరిష్కారానికి మళ్ళీ మళ్ళీ ప్రజావాణికి వస్తున్నారని తెలిపారు. అలా కాకుండా ప్రజావాణి ఫిర్యాదులకు శాశ్వత పరిష్కారం దిశగా అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించిన మీదట క్షేత్రస్థాయిలో నిజానిజాలు తెలుసుకొని పరిష్కారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో కోరారు .ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో, 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నందున పోటీల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సోమవారం అన్ని మండలాలలో పోటీలు ప్రారంభమైనందున పోటీలకు సంబంధించిన వివరాలను ఫోటోలతో సహా జిల్లా పరిషత్ సీఈవోకు పంపించాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపికైన బృందాలను జిల్లా స్థాయికి పంపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. క్రిస్టియన్ పల్లి కి చెందిన నిఖిల్ రాజు అనే 13 సంవత్సరాల అబ్బాయి 6సంవత్సరాల వయసు నుండి మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల బాధ పడుతుండగా, శస్త్రసికిత్స నిమిత్తం కలెక్టర్ ను కలువగా అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, ఆర్డీఓ అనిల్ కుమార్, డీఆర్డీఓ యాదయ్య, జెడ్పీసీఓ జ్యోతి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదుదారుల నుండి స్వీకరించారు

సమస్యల పై సీపీఐ(ఎం) రాజీలేని పోరాటం

- సీపీఐ(ఎం) జిల్లా వర్క్‌షాప్
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్

నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



సమస్యల పట్ల సీపీఐ(ఎం) రాజీలేని పోరాటాలు చేస్తుందని, మతపరమైన పాలనకు కర్నాటక ప్రజలు చరమగీతం పాడారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి. సాగర్ అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జిల్లా వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో ఆ రాష్ట్ర రక్షణ చట్టం అయిన 371సి చట్టం నిర్వీర్య కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విజ్ఞత మరిచి విద్వేశ పూరిత ప్రసంగాలు చేసినా కర్ణాటక ప్రజలు నమ్మదలేదన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత రైల్వే, బ్యాంకింగ్, బ్యాక్‌లాక్ పోస్టులేవి భర్తీ చేయలేదన్నారు.మత మౌఢ్యపాలనకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటాలు చేస్తున్నదన్నారు. కేంద్రంతో పాటు రాష్ట్ర పాలన పట్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను చేస్తున్నామన్నారు.రాష్ట్ర పాలకులు ఇచ్చిన హామీ మేరకు లక్ష రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. ముంచుకొస్తున్న కేంద్ర ముప్పుకు వ్యతిరేకంగా రాష్ట్రంలో సీపీఐ(ఎం), సీపీఐ కలిసి ఉద్యమాలకు సిద్ధమౌతున్నారు. వామపక్ష భావజాలం పెంపొందింపే విధాంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రాములు, సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు పద్మ, మేనేజర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

జిపి కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి : సీఐటీయూ

మహబూబ్ నగర్ : జిల్లాలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీవర్కర్స్ జీతాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ జిల్లా రెవెన్యూ కలెక్టరుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నుంచి ఆరు నెలల జీతాలు బకాయిలు ఉన్నాయన్నారు. ఆదాయాలున్న మేజర్ గ్రామపంచాయతీలో కూడా రెండు నెలలు జీతాలు బకాయిఉన్నాయని ,కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలో, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన వాటిలో ఐదు నుంచి ఆరు నెలల జీతాలు బకాయి ఉన్నాయని గుర్తుచేశారు. తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, రాములు గౌడ్ తదితరులు జేసీ సీతారామారావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. అక్కడే ఉన్న డిపిఓ వెంకటేశ్వర్లు గారిని, డిఎల్పిఓ వరలక్ష్మి గారిని తక్షణమే పంచాయతీల బడ్జెట్లు మరియు పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీలను లిస్టు మొత్తం సమర్పించాలని ఆదేశించారు. ఆదాయాలున్న గ్రామపంచాయతీలో తక్షణమే జీతాలు ఇచ్చుటకు ఆదేశాలు ఇవ్వాలనిడీపీఓను ఆదేశించారు.

రైతులను దోచుకుంటున్న మిల్లర్లు

- క్వింటాలుకు 8 కేజీలు తరుగు తీస్తున్న కొనుగోలు సిబ్బంది,
- మిల్లర్లు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు
- రైతులు ఒక్క గింజ కూడా నష్టపోరాదు : ఎంపీపీ, జెడ్పీటీసీ





నవతెలంగాణ- మహమ్మదాబాద్

వరి ధాన్యం రైతులపై మిల్లర్లు ఉక్కు పాదం మోపడంతో ఆగ్రహించిన రైతులు. సోమవారం మండల కేంద్రంలో మహబూబ్‌నగర్ తాండూర్ ప్రధాన రహదారిపై ముళ్లకంచలు వేసి దాదాపు2గంటలు రాకపోకలు నిలిపివేసి నిరసన తెలిపారు.పోలీసులు వచ్చి సముదాయించిన ఫలితం లేకపోవడంతో తహసీల్దార్ ఆంజనేయులుకు.. సమాచారం ఇవ్వడంతో తహసీల్దార్ ఆంజనే యులు వచ్చి రైతులను సముదాయించారు. స్థాయి అధికారులతో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తహసీల్దార్ ఆంజనేయులు సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, డీఎస్ఓ బాలరాజ్ అక్కడికి చేరుకొని రైతులు,మిల్లరు యజమాని అశోక్ తో చర్చించారు. రైతులు అధికారులతో మాట్లాడుతూ. కొనుగోలు కేంద్రంలో క్వింటాలు పై 3 కేజీలు తరుగుడు... మిల్లర్ల దగ్గరికి వెళ్లిన తర్వాత క్వింటాలుకు 5 కేజీల.... చొప్పున తర్వాత ఒక్క క్వింటాలుకు 8 కేజీలు నష్టపోతున్నం అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.. ఈ విషయం తెలుసుకున్న "ఎంపీపీ మాధవి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డిలు "మిల్లర్ యజమానితో మాట్లాడుతూ. రైతు ఒక గింజ కూడా నష్టపోవడానికి వీల్లేదని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక్క బస్తా 40 కేజీల తో పాటు 700 గ్రాములు తూకం చేసి అమ్ముతారు. తర్వాత రైతుల అపరాధంగా తరుగుడు తీస్తే ఊరుకునేది లేదని మిల్లర్ యజమాని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారుల వెనక హన్వాడ తాసిల్దార్ శ్రీనివాసులు, మహ్మదాబాద్ తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి,ఎన్ఫోర్స్మెంట్ డీటీ ఆదిత్య గౌడ్,డిటి బాల ప్రసాద్‌లున్నారు.

పేరుకే రైతును :గుళ్ళ రాములమ్మ

వరి చేను కోసి రామాలయం దగ్గర వడ్లు పోసి నెల 15 రోజులు అవుతున్నది.కొనుగోలు కేంద్రాన్ని ఓపెన్ చేసి నాలుగు ఐదు రోజులు అవుతుంది కానీ వడ్లు మాత్రం తూకం చేయడం లేదు వర్షంతో వడ్లు నాని మొలకలు వచ్చిన కొనుగోలు కేంద్ర నిర్వాహకులు గాని, ఎవరు పట్టించుకుంటలేరు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తరుగుడు తీసేయకుండా తూకం చేయాలని తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : జెడ్పీ వైస్‌చైర్మన్



కొత్తకోట : చదువుతో పాటు ప్రతి విద్యార్థికి క్రీడల్లో రాణించాలని జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్ లు అన్నారు. సోమవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో పొగాకు భద్రప్ప మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలు 17వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ అవకాశాలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి ఆటలో ఖో ఖో క్రీడలో విజేతగా నిలిచిన అప్పరాల యువకులకు మున్సిపల్ చైర్ పర్సన్ రూ.500ల నగదును ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, తహశీల్దార్ బాల్ రెడ్డి, ఎంపీడీఓ రవిందర్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, గిర్దావర్ శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, కౌన్సిలర్లు సంధ్య రవీందర్ రెడ్డి, అయ్యన్న, తిరుపతి, ఖజామైనోద్దీన్, కో ఆప్షన్ సభ్యులు వహీద్, వసీం, నాయకులు శ్రీనుజి, బాలకృష్ణ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం



వీపనగండ్ల : క్రీడలతోనే మానసికోల్లాసం అని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ, ఎస్సై రామన్ గౌడ్, ఎంపీడీవో కతలప్ప సర్పంచ్ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కబడ్డీ వాలీబాల్, ఖోకో ,అథ్లెటిక్ 100,400 మీటర్ల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుంకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ , ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి , కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చా పల, సాయి బాబ,బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, సీఆర్పీ వెంకటేష్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం : కలెక్టర్



వనపర్తి : జిల్లా అధికారుల్లో ఉత్సాహాన్ని నింపి వారిలో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడంతో పాటు వారి సేవలను గుర్తించడానికి ప్రతి వారం ఒక అధికారిని సన్మానించనున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రకటించారు. సోమవారం వనపర్తి కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో ఫిర్యాదుదారుల నుంచి నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆయా శాఖల ద్వారా పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు సేవచేయాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉంద న్నారు. ఇందులో భాగంగా జిల్లా అధికారులు తమకు సరైన సిబ్బంది లేకున్నను ఉన్న సిబ్బందితో నే కృషి చేసి ఉత్తమ ఫలితాలు సదిస్తున్నారని ప్రశంసించారు. గతవారం ఉత్తమ సేవలు అందించిన ఈ.ఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, తాహసీల్దార్ రాజేందర్ గౌడ్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డిలను సన్మానించారు. అధికారులు తమ బాధ్యతలను కృతనిశ్చయంతో పూర్తి చేసి ప్రశంసలు పొందాలని సూచించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, పి.డి డి.ఆర్ డి. ఎ నర్సింహులు, ఆర్డీవో, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు



వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఏడు ఫిర్యాదులు అందాయని అదనపు ఎస్పీ జాకీర్ హుస్సేన్ తెలిపారు ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణికి అందిన ఫిర్యాదుల లో నాలుగు సంబంధిత ఫిర్యాదులు మూడు భార్యాభర్తల ఫిర్యాదులని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆత్మకూరు : పట్టణంలోని ఆరో వార్డు బీసీ కాలనీకి చెందిన బోలెల్లి చంద్ర న్న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వార్డు మాజీ మెంబర్ గద్దమీది గాయత్రి శ్రీనివాసులు దహనసంస్కారాల నిమిత్తం ఐదు వేల ఆర్థిక సహాయం చేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు యువకులు కమల్, సౌమిత్, మాసూం, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.



పోరాటాలకు సిద్ధం కావాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజ్



పాన్‌గల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ.నాగరాజ్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా, పాన్ గల్ మండలం, తెల్లరాళ్ల పల్లి గ్రామంలోని లిటిల్ స్టార్ హైస్కూల్లో 3వ రోజు కొనసాగుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వ శిక్షణ తరగతుల సందర్భంగా"జాతీయోద్యమంలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వారు హాజరై మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకుల చెర సాల లో మగ్గుతున్న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని జరిగిన భారత జాతీయోద్యమంలో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. స్వాతంత్రం అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐకృషి చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక జాతీయ నూతన విద్యా విధానం పేరు తో కాషాయీకరణ, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అశాస్త్రీయమైన చదువులను చేర్చి, విద్యార్థుల మెదళ్లను మరింత చీకట్లోకి నెట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బీజేపీ ప్రభుత్వంపై పోరాడే విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, దేశద్రోహి కేసులను బనాయించడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసనలు తెలిపే వారిపై ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమేనని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది, సహాయ కార్యదర్శి రాఘవ,వినోద్,క్రాంతి,విల్సన్ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

29వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె



కొత్తకోట : వీవోఏల సమస్యలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదని వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహ ఆరోపించారు. సోమవారం వీవోఏ లు చేపట్టిన సమ్మె 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఐకేపీ వివోఏల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం గ్రామ సంఘాల సహాయకులుగా పనిచేస్తున్న ఐకెపి వివోఏ సమస్యలు పరిష్కరించాలని వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హులైన వీవో ఏలను సీసీఓలుగా ప్రమోషన్ కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.వీవోఏ లకు రూ. 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షలు అరుణ, ప్రధాన కార్యదర్శి శ్రీలత, కోశాధికారి శ్రీనివాసులు, పల్లవి, అంజనమ్మ, మంజు లత, శిరీష, శారద, శ్రీవాణీ, నీరజా,లావణ్య, పుష్పాలత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె..

వీపనగండ్ల : మండల కేంద్రంలో మండల మహిళా సమైక్య కార్యాలయం ఎదుట వీవోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు బాలి ఈశ్వరయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగయ్య , ప్రసాద్, నాగలక్ష్మి ,వరలక్ష్మి , పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ



కొత్తకోట : పట్టణ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమీపంలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 13వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా 1.1.2021నుంచి 31.3.2023వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై 5.5.2023 నుంచి 13.5.2023 వరకు మండలంలోని 22గ్రామ పంచాయతీలలో సామాజిక తనిఖీ చేసి గ్రామ సభలు నిర్వహించారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజా వేదికలో జిల్లా, మండల అధికారుల సమక్షంలో వివరాలను సామాజిక తనిఖీల బృందం వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, అదనపు డీఆర్డీఓ కృష్ణయ్యలు హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు మరింత వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక తనిఖీలో కొన్ని అవకతవలు ఉండొచ్చు వాటిని పరిగణలోకి తీసుకుని పనులు నిలిపి వేయకుండా మరోసారి పొరపాట్లు జరగకుండా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. గతంలో ఉన్న డీఆర్డీఓ అధికారి కోదండరాం అవినీతికి బయటపెట్టి విధుల నుంచి తొలగించడం జరిగిందన్నారు. గ్రామంలో పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కోరారు. ఏపీడీ సుల్తాన్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఏపీఓ రాములు, మండల కో ఆప్షన్ సభ్యులు అల్లబాష, సిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనలో మాజీమంత్రి



వీపనగండ్ల : ఉమ్మడి మండలంలోని అమ్మాయి పల్లి గ్రామంలో జమ్మలమ్మ దేవి విగ్రహ ప్రతిష్టాపన, దేవాలయ మహోత్సవానికి గ్రామ దేవాలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు, భక్తుల ఆహ్వాన మేరకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వేడుకల్లో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ స భ్యులు శాలువాతో మాజీమంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెబ్బేటి, రామచంద్రారెడ్డి, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచ్ పల్లి యాదవ్, విద్యాసాగర్ రావు వడ్డేమాన్ , బిచ్చన్న, గ్రామస్తులు, జూపల్లి అనుచరులు పాల్గొన్నారు.

పోరుయాత్రను జయప్రదం చేయండి

ఆత్మకూరు : అమరచింత మండలంలోని కొంకొన్ వానీ పల్లి గ్రామంలో సోమవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. ఈ నెల14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇంటింటికీ పోరు పాదయాత్రలు కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. నేడు వనపర్తిలో సీపీఐ ఇంటింటికీ పోరుబాటయాత్ర కార్యక్రమం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రావాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో. గ్రామ సీపీఐ నాయకులు జీ. మల్లేష్, కుతుబ్, అంజన్న, కృష్ణయ్య వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.



ఎం.వీ.రామన్ విద్యార్థుల ప్రభంజనం

ఆత్మకూరు : పట్టణంలోని ఏం.వీ. రామన్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి.(సీబీఎస్సీఈ) ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠ శాలల్లో మొత్తం విద్యార్థులు 162 విద్యార్థుల గాను 100% ఉత్తీర్ణత సాధించారు .వీరిలో 11 గురు విద్యార్థులకు పదికి పది పాయింట్లు తెచ్చు కున్నారు. శశిధర్ (97.2) అక్షయ(97.2) నాగ క్రాంతి (96.8) కృష్ణారెడ్డి. (96.8) ఆదిరెడ్డి (96.4) భరత్ రెడ్డి(96.2) సహస్ర రెడ్డి (96.2) ఎండీ సోహెబ్ (96.2) సాంబశివుడు 96.6 ఉదయ్ కుమార్ రెడ్డి (96.6) సాయి వర్షిత (94.2) వీరికి పదికి పది పాయింట్లు సాధించారు. ఇట్టి గొప్ప ఫలితాలను సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పాఠశాల చైర్మన్ మొగలి శ్రీధర్ గౌడ్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు ఘన సన్మానం



వనపర్తి :ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. వనపర్తి పట్టణానికి చెందిన మాధవరావు కుమార్తె ప్రణతిసిందే ఇంటర్మీడియట్ సెకండియర్ బై.పీ.సీ లో 983 మార్కులతో జిల్లా టాపర్ స్థానంలో నిలువగా వారి స్వగృహంలోనే ప్రత్యేకంగా అభినందించారు.యాపల్ దీన్నే గ్రామస్తుడు మద్దిలేటి కుమారుడు, జాగృతి కళాశాల విద్యార్థి సాయి ప్రణీత్ ఇంటర్ మొదటి సంవత్సరం 470 మార్కులకు 461 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలవడంతో విద్యార్థిని సన్మానించారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు డీ మాధవ రావు దంపతులు, అఖిలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు,జానంపేట రాములు, కార్యదర్శి రమేష్, వైయస్సార్ టీ.పీ యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి సతీష్, సలీం పాల్గొన్నారు.

సమాజమార్పు కోసం పనిచేయాలి : ఎంఈఓ

పానగల్ : ఉన్నత చదువులు చదివి సమాజ మార్పు కోసం ప్రతి విద్యార్థి పనిచేయాలని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాలలో ఆవరణంలో విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. పదో తరగతి ఉత్తమ మార్కులు సాధించిన లిటిల్ స్టార్ విద్యార్థులను పాన్గల్ మండల విద్యాధికారులు ఉపాధ్యాయులు సన్మానించారు. లిటిల్ స్టార్ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించి టెన్ బై టెన్ మార్కులు సాధించిన ఆ పాఠశాల విద్యార్థి మండల్ టాపర్గా నిలిచిన విద్యార్థి తోపాటు ఆ పాఠశాల విద్యార్థులను సన్మానించారు. మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పాఠ శాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్, ప్రిన్సిపాల్ కాక ఆంజ నేయులు. పాఠశాల బృందం, జర్నలిస్టు ఏం బాల్యానాయక్ పాల్గొన్నారు.



అనుమతిలేని కళాశాలలో చేరొద్దు

వనపర్తి రూరల్ : ఇంటర్మీడియట్ బోర్డు అనుమతిలేని కళాశాలలో విద్యార్థులు చేరొద్దని, ఇంటర్మీడియట్ బోర్డు అనుమతి లేని కళాశాలలో అడ్మిషన్ అనుమతించబడవని జాకీర్ హుస్సేన్ తెలిపారు.ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ పొందే విద్యార్థులు ఆ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డ్ హైదరాబాద్ అనుమతి ఉంటేనే అడ్మిషన్ పొందాలని, ఒకవేళ అనుమతి లేని జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందితే దానికి ఇంటర్మీడియట్ బోర్డు బాధ్యతవహించదనితెలిపారు. విద్యార్థులు తెలుసు కొనుటకు వెబ్సైట్ Tsbie. cgg.gov.in ద్వారా తెలుసుకోవాలని కో రారు. జిల్లాలో ఎన్ని ప్రైవేట్ కాలేజీలకు ఇంటర్ అనుమతి ఉందో విద్యార్థులకు తెలిసేలా జాబితాను చూపించాలని కాలేజీ , హాస్టళ్లకు అనుమతులు తెలిసేలావివరాలు తెలపాలని పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు : మండలంలోని రేచింతల గ్రామంలో సోమవారం బొంబాయి వెంకటన్న కుమారుడు వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ నాయకులు కృష్ణారెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, అమర చింత మండల నాయకులు, జుబెర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ముందు కూలీల ధర్నా

నవ తెలంగాణ- కోడేరు

మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద చేసిన పనులకు పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని క్షేత్రస్థాయిలో పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కోడేరు ఎంపీడీవో కార్యాలయం ముందు కూలీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన ఉపాధి హామీ పనులకు ఇంతవరకు డబ్బులు చెల్లించలేదని ఆరోపించారు. తక్షణమే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో త్రాగునీటి వసతి కల్పించాలని, నీడ కోసం టెంట్లు ఇవ్వాలని, గడ్డపారలు, పారలు ,తట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో శ్రవణ్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వగా ఆయన సమస్యలు పరిష్కరించడం కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు నల్లవెల్లి నాగేష్ , పబ్బతి స్వామి, సేవకుల సలేశ్వరం , నల్లవెల్లి ఉషన్న, జంగ నిరంజన్, కురువ శేఖర్, నీలమ్మ , నిరంజనమ్మ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రాకొండలో వైభవంగా బోనాల వేడుక

నవతెలంగాణ -తెలకపల్లి



మండల పరిధిలోని రా కొండ గ్రామంలో బొడ్రాయి పునర్ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం మహిళలు పెద్ద ఎత్తున ఆచార సంప్రదాయాలతో, భాజా భజంత్రీలతో గ్రామ ప్రవీదుల గుండా బోనాల ఊరేగింపు నిర్వహించి బొడ్రాయి దగ్గర సమర్పించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు గ్రామ సర్పంచ్ స్రవంతి సరేందర్ గౌడ్, బిఆర్ఎస్ మండల యువజన విభాగ అధ్యక్షుడు పర్వతాలు ఎంపీటీసీలు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు ప్రజలు యువకులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

ఈ నెల 17న మండల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ - తెలకపల్లి

తెలంగాణ చీఫ్ మినిస్టర్ కప్ 2023 కు సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 17 న మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీపీ కొమ్ము మధు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొమ్ము మధు అధ్యక్షతన మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 నుంచి 36 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్న క్రీడాకారులకు నిర్వహించే అథ్లెటిక్స్, ఫుట్ బాల్, కబడ్డీ, ఖో.ఖో ,వాలీబాల్ పోటీలలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ము మధు ,ఎంపీడీవో భాస్కర్, ఎంఈఓ ఎస్ చంద్రుడు నాయక్, మండల కమిటీ సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

హామీని అమలు చేసిన జగన్నాథ్ రెడ్డి

నవతెలంగాణ- మాగనూర్



మాగనూరు మండల పరిధిలోని వర్కూర్ గ్రామంలో తాగునీటికి ఇబ్బంది ఉన్నదని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ మక్తల్ బిఆర్ఎస్ నేత విజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి గారిని ఆ గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఉప సర్పంచ్ కృష్ణయ్య, గ్రామ పెద్దలు గ్రామస్తులు కలసి కోరారు. అయన స్పందించి , వెంటనే ఎనిమిది లక్షల 50 వేల రూపాయలతో వాగులో నూతనంగా బోరు వేయించారు. ఒక లక్ష వ్యయంతో 7. 5 మోటర్ పంప్ సెట్ మరియు స్టాటరు కేబుల్ వైరును ఉప సర్పంచ్ కృష్ణయ్య మరియు గ్రామస్తులకు అందజేశారు. మంగళవారం తాగునీటి యొక్క పైప్ లైన్ ప్రారంభించి గ్రామానికి నీటి సరఫరా చేయనున్నారు మాగనూరు మండలం వర్కూర్ గ్రామంలో తాగునీటి కోసం ఎనిమిది లక్షల 50 వేల రూపాయలతో ఖర్చు చేసిన మక్తల్ బిఆర్ఎస్ నేత విజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి నేడు ఒక్క లక్ష రూపాయలతో 7.హెచ్.పి పంపు, స్టాటరు పైపులు, కేబుల్ వైరు, గ్రామస్తులకు అందజేత 16..5..23 న త్రాగునీటి పైపులైన్ ను ప్రారంభించనున్న మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు.

బాధిత కుటుంబాన్ని గువ్వల పరామర్శ

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన వినుగంటి కొండయ్య మరణించారు. విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు పరామర్శించారు.

ఈనెల 18న వాహనాలకు వేలం పాట

తెలకపల్లి : మండల కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఈ నెల 18న గురువారం ఉదయం11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఇటీవల వివిధ నేరాల్లో పట్టుబడ్డ 21 ద్విచక్ర వాహనాలకు నాగర్ కర్నూలు జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్ సోమవారం తెలిపారు. ఆసక్తిగలవారు 5 వేల రూపాయలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని వారు కోరారు. ఒకవేళ వేలంపాటలో ద్విచక్ర వాహనం రాకపోతే అదే రోజు మధ్యాహ్నం డిపాజిట్ రూపాయలు వేలంపాట దారులకు చెల్లించనున్నట్లు వారు తెలిపారు.

మండల పరిషత్ సమావేశ మందిరానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

తాడూరు : మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సోమవారం తాడూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 15 లక్షల రూపాయలతో కొత్తగా మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వెంటనే ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మేడిపూరు పొలమూరు గుట్టల పల్లి పలు అభివృద్ధి పనులకు ప్రారంభించామన్నారు. అల్లాపూర్ గ్రామంలో వైకుంఠధామం అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎంపీపీ శ్రీదేవి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యారా రమేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం మాశన్న, పర్వతాలు కృష్ణయ్య, సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

20 న ఎన్‌పిఆర్‌డి జిల్లా స్థాయి విస్తృత సమావేశం

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లో ఎన్‌పిఆర్‌డి. వికలాంగుల సంఘం జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఈనెల 20న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరుగుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ సోమవారం పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడివయ్య ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లాలోని వికలాంగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మండల స్పోర్ట్స్ కమిటీ సమావేశం

తాడూర్ : మండల కార్యాలయంలో ఎంపీపీ చాంబర్ లొ ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన మండల స్పోర్ట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశ ఉద్దేశించి ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీఫ్ మినిస్టర్ కప్ కు క్రీడాకారులను గుర్తించి క్రీడలకు అన్నారు. క్రీడల ద్వారా 16 సంవత్సరాల నుండి 36 సంవత్సరాల వయసు గల అందరూ క్రీడల్లో పాల్గొన వచ్చని పెర్కొన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో గంగమోహన్,ఎంఈఓ భాస్కర్ రెడ్డి ,వనజ పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోనిచంద్రకల్ గ్రామంలో సోమవారం స్థానిక సర్పంచ్ నాగయ్య కొల్లాపూర్ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సింగిల్ విండో అధికారు లతో కలిసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ,సింగిల్ విండో డైరెక్టర్స్ వరదరాజుల వెంకటేశ్వరరావు,బండి వెంకటమ్మ ,సిపిఐ జిల్లా కార్యదర్శి మొట్టె బాలనర్సింహ్మా ,దళిత సమాఖ్య జిల్లా అద్యక్షులు ఎదిరెపల్లి కాశన్న,గ్రామ ఉప సర్పంచ్ మంగదుడ్డి చిన్నయ్య , బిఆర్ఎస్ గ్రామ అద్యక్షులు బండి రవి ,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి బండి లక్ష్మిపతి ,గ్రామ పెద్దలు ,మంగదుడ్డి మశన్న ,బండి రాములు,మంగదుడ్డి వెంకటయ్య ,బండి శ్రీను,పుట్ట కుర్మయ్య ,కేసుమళ్ళ లక్ష్మీ రైతులు సింగిల్ విండో సీసీఓ కృష్ణ కుమార్,రాముడు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగతో పేదలకు పెను భారం ?

- మూఢనమ్మకాలతో అవస్థలు పడుతున్న గ్రామీణ ప్రజలు .
- అప్పులు తెచ్చి అవస్థలు పడుతున్న దుస్థితి

నవతెలంగాణ- అచ్చంపేట

మూఢనమ్మకాల ముసుగులో పేద ప్రజలను నమ్మిస్తున్నారు మోసం చేస్తున్నారు. కొందరు ప్రజలు బొడ్రాయి పనులు చేసుకోవడానికి ఆసక్తి చూడకపోతే వారి పైన హేళన చేసే విధంగా చూస్తున్నారు. ప్రతి పనిలో 60 శాతం ప్రజలు చేయ డానికి ఆసక్తి కనబరుస్తున్నారు. 40శాతం ప్రజలు వ్యతిరేకిస్తున్నారు ఆర్థిక పరిస్థితుల కారణంగా అవస్థలు పడే పరిస్థితులు వస్తాయని కొందరు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేరుశనగ పంట, వరి పంట రైతులకు చేతికి వచ్చిన సందర్భంలో ప్రతి ఇంట్లో కొంత నగదు రూపాయలు వస్తున్నాయి.. పేదలు గ్రామీణ ప్రాంత రైతుల దగ్గర డబ్బులు చేతిలో ఉంటే కొందరి రాజకీయ నాయకుల మాటలు ఆలోచనతో బొడ్రాయి పండుగ ద్వారా ఉన్న డబ్బులను ఖర్చు చేసే విధంగా కొందరు నాయకులు విహరిస్తున్నారు. ఈనెల 17 ,18 తారీకులలో బల్మూరు మండలంలోని చెన్నారం ,గట్టు తుమ్మెను, బలమూరు మండల కేంద్రం బొడ్రాయి పండుగలు నిర్వహించుకుంటున్నారు అదే విధంగా. 29న ఉప్పునుంతల మండల కేంద్రం, సమీపంలోని లింగోటం గ్రామాలలో నిర్వహణకు.. పల్లె ప్రజలు పెద్ద మనుషుల సమక్షంలో తీర్మానం చేసుకున్నారు. బొడ్రాయి పండుగను పురస్కరించుకొని ప్రతి ఇంట్లో. కొత్త బట్టలు ,మాంసము, మందు ,విందులు ఇలా 50.వేల నుంచి లక్ష రూపాయలు వరకు ఖర్చు అవుతున్న పరిస్థితులు నెలకు ఉన్నాయి. దీంతో గ్రామీణ పల్లె ప్రజలు అప్పుల ఊబిలోకి వెళ్లే పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు.. ప్రజల సొమ్ముతో ప్రతినెల లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్నారు. వాహనాల నిర్వాహన పెట్రోల్ డీజిల్ బత్యాల పెడతో లక్షల రూపాయలు ప్రజల సొమ్మును వినియోగించుకుంటున్నారు. ఇలాంటి నేపథ్యంలో బొడ్రాయి పండుగ ఖర్చులు ఎమ్మెల్యే భరిస్తే బాగుంటుందనిపల్లె ప్రజలు భావిస్తున్నారు. దేవుళ్ళ పేరుతో బిజెపి ప్రభుత్వం రాజకీయాలు చేస్తూ పల్లె ప్రజలను అవస్థలకు గురిచేస్తుందని పల్లె ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

> ఊరికి పట్టిన దరిద్రం పోవాలంటే. పల్లె ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే... పల్లెల్లో బొడ్రాయి పండుగలు ఘనంగా నిర్వహించుకోవాలంట.ఆర్థికంగా విదేశాల్లో స్థిరపడిన గ్రామీణ ప్రాంత వాసుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. దేవుళ్ళ పేరుతో రాజకీయ నాయకులు బొడ్రాయి పండుగను తీసుకొచ్చి గ్రామీణ ప్రాంత పేద ప్రజలను అప్పుల చేస్తూ గురిచేస్తున్నారు. ప్రజల మూఢనమ్మకాలను తెలివిగా భావించిన కొందరు రాజకీయ నాయకులు గ్రామపంచాయతీలలో విత్తనం చేస్తూ బొడ్రాయి పండుగను నిర్వహించాలని తీర్మానం చేసు కుంటున్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ -కందనూలు

గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామ పంచాయతీ లలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు కొన్ని గ్రామపంచాయతీలో పీజింగ్ పేరుతో వేతనాలు చెల్లించకుండా గ్రామపంచాయతీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పై సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన పత్రాలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్‌కి ఇచ్చారు. ఈ



సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా 485 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల కొన్ని గ్రామపంచాయతీలో వేతనాలు చెల్లించ కుండా కార్మికులను తీరువైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మూడు నుంచి ఏడు నెలల వరకు వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన పిఆర్సి మాటను వెంటనే నిలుపుకోవాలని లేదంటే రాబోయే రోజుల్లో నిరవధిక సమ్మెకు పూనుకుంటామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ బాలస్వామి జిల్లా నాయకులు శాంతయ్య ఈ సుబ్ తిరుపతయ్య వెంకటస్వామి వెంకటయ్య చిట్టెమ్మ అలివేల కృష్ణమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

' ఎంపికైన లబ్దిదారుల జాబితాపై సమగ్ర విచారణ చేపట్టాలి '

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అక్రమాలపై విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నాడు కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో అచ్చంపేటలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీ వారు చెప్పిన వారికి మాత్రమే అర్హులుగా ఎంపిక



చేసి డ్రా నిర్వహించారని, ఎంపికైన లబ్దిదారుల్లో మెజారిటీ లబ్దిదారులు అనర్హులుగా ఉన్నారని ఆరోపించారు. అక్రమ పద్ధతిలో సాగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుపై రీసర్వే చేపట్టి అర్హుల జాబితాకు సరైన గైడ్లెన్స్ రూపొందించాలని ఇండ్ల కేటాయింపులో అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, ఎంపికైన లబ్దిదారుల జాబితాపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులందరికీ కట్టించడంతోపాటు సొంత స్థలాలు ఉన్నవారికి ఇస్తామన్నా మూడు లక్షలను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీఓ కార్యాలయంలోని ఏఓ నేనావత్ రాములుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వై శ్రీనివాసులు, మాజీ ఎంపిపి రామనాథం, సీనియర్ నాయకులు కాశన్న యాదవ్, ఐఎన్టీయుసి తాలుకా అధ్యక్షులు మహబూబ్ అలీ, యుగంధర్ గౌడ్, లచ్చా నాయక్, కృష్ణారెడ్డి, ముత్యాలు, మహేష్, దశరథ్, సంతోష్, చందు, శ్రీశైలం, మౌలానా,మహిళ నాయకులు సుశీల, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, కన్సిలర్లు పాల్గొన్నారు.

29వ రోజుకుచేరుకున్న వీవోఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ - తెలకపల్లి

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి కనీస వేతనం నెలకు 26వేలరూపాయలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు సోమవారం 29 వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వివోఏ ల న్యాయబద్దమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏ ల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కోశాధికారి మల్లేష్, ఖాజాజీ, నీలమ్మ, వరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : వీవోఏల సమస్యలు పరిష్కరించాలి తమ న్యాయమైన డిమాండ్ కోసం



నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. వెంకటస్వామి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలి.2 సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.కార్యక్రమంలో వెంకటస్వామి లక్ష్మి జులేఖ,పద్మ,భారతి, సుధాకర్, జిత లక్ష్మీ ,రజిత ,ఎంపీపీ శ్రీదేవి, మేడం పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె చేపట్టి సోమవారం నాటికి 29 రోజులు అయింది. ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వివోఏల సమస్యలు పరిష్కరించాలని వీవో ఏల సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సమ్మెను ఉధృతం చేసి ప్రభుత్వం దృష్టికి తెచ్చేలా చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం తమ హక్కుల కొరకు చేసే సమ్మెళనం నిర్లక్ష్యం చేయడం సరికాదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల సంఘం అధ్యక్షుడు గుండు వెంకటయ్య, జగన్, గోపాల్ నాయక్, రజని, సురేఖ ,కురుమయ్య ,రాజు, రమేష్ ,కాశన్న ,నజియా, తిరుపతమ్మ, శివమ్మ, శివలీల, ప్రమీల ,సువర్ణ ,సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య గమ్యం పుస్తక ఆవిష్కరణ

వనపర్తి : సిఐటియు వనపర్తి జిల్లా కార్యాలయంలో 'సాహిత్య గమ్యం' అనే పుస్తకాన్ని పలువురు కవులు రచయితలు సోమవారం ఆవిష్కరించారు. సాహిత్య గమ్యం రచయిత డాక్టర్ అద్దేపల్లి రామ్మోహన్ రావు రచనలు ఎట్లా ఉండాలనే అంశంపై సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడారు. ప్రజలకు అనుకూలమైన రచనలు చేయాలని, నేటి సరళీకరణ విధానాలు వేగంగా అమలు చేస్తున్న ఈ తరుణంలో ప్రపంచ కోటీశ్వరుల్లారా ! ఏకంకండి! మనకు పోయేదేమీ లేదని, ప్రజలకు తప్ప అందరిని భయపెడుతున్న నినాదం ఇదని ఆయన గుర్తు చేశారు. నేడు కోటీశ్వరులు శతకోటీశ్వరులు అవుతున్నారని, 2014 లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న భారతీయులు 20 కోట్ల మంది ఉంటే 2022 లెక్కల ప్రకారం 46 కోట్ల కు దారిద్రరేఖకు దిగువకు చేరారని గుర్తు చేశారు. పేదరికం పెరుగుతున్న ఈ తరుణంలో రచనలు, ప్రజా కళలు రచనలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. నేడు అంతర్జాతీయ వ్యాపార తుఫానులో సొంత ముద్ర చెరిగిపోయిన వింత వస్తువుని, మనిషి స్థానంలో కొనుగోలు దారులు కొంటున్నారన్నారు. గతంలో అవసరం కోసం వస్తువులు కొనేవాళ్ళమన్నారు. నేడు స్థాయి కోసం వస్తువులు కొంటున్నామని చెప్పారు. రేపు తాను ఒక వస్తువుని కావడం కోసం జీవితాన్ని అమ్ముకుంటున్నానని నేటి పరిస్థితులను విమర్శించారు. వీటిని భవిష్యత్తులో సరళీకరణ విధానాల పైన మతోన్మాదం పైన పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేసేందుకు మీ రచనలు ఉండాలని కవులను కోరారు.ఈ పుస్తకావిష్కరణ సభలో ప్రముఖ కవులు జనజ్వాల, సీనియర్ రచయితలు స్వరాజ్యం, నాయకంటి నరసింహ శర్మ, రాజారాం ప్రకాష్, కృష్ణయ్య, గోపాలకృష్ణ ,ఎన్ రాములు, బి.నరేందర్, మహేష్ లు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి 31 వేల విరాళం

-ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రముఖ శైశవ క్షేత్రము శ్రీశైలం ఉత్తర ముఖద్వారంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాంలో జరుగుతున్న నిత్య అన్నదానానికి భక్తులు 31 వేల నూటా పదహారు రూపాయలు విరాళంగా ఇచ్చా రని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ సోమవారం తెలిపారు. పల్కపల్లి వాస్తవ్యులు సూరం రవీందర్ రెడ్డి ధర్మపత్ని కిష్టమ్మ ,వారి కుమారుడు, కోడలు, సూరం సంతోష్ రెడ్డి ధర్మపత్ని స్వాతి వారి



కుమార్తె సిసిల్యా రెడ్డి, కుమారుడు రాజ్ నారాయణరెడ్డి సోమవారం నాడు ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించుకొని స్వామి వారి సేవలలో పాల్గొన్నారని అన్నారు. దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని, భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారని తెలిపారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా రూముల సౌకర్యం పార్కింగ్ షెడ్ సీసీ కెమెరాలు ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా అభివృద్ధి చేశారని తెలిపారు. అభివృద్ధి లో భాగంగా ప్రతిరోజు 500 నుంచి 600 మంది భోజనం చేస్తున్నం దున మా వంతు సహాయంగా నిత్య అన్న దానానికి ఇట్టి విరాళాని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇవ్వడం చాలా సంతోషక రమ న్నారు. వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఉమామహేశ్వర దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలి

నవతెలంగాణ బిజినేపల్లి

గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్‌కి యూనియన్ మండల అధ్యక్షులు వెలుగొండ రాములు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు వెలుగొండ రాములు మాట్లాడుతూ మే15 నవతెలంగాణ మండలంలో నంది వడ్డేమాన్ గ్రామంలో గ్రామపంచాయతీ వాటర్ మెన్ గా పనిచేస్తున్నారు. ఉప్పుగంటి ఆంజనేయులు తండ్రి లక్ష్మయ్య యధావిధి పనిలో భాగంగా వాటర్ విప్పడానికి



ట్యాంక్ దగ్గరికి వెళ్తున్న సమయంలో అక్కడే మద్యం సేవించి ఉన్నటువంటి రాంపురం మన్యకొండ తండ్రి సత్తన్న దాడి చేయడం అమానుషం చర్య అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పూట గడవడమే కష్టంగా ఉన్నా గ్రామపంచాయతీలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్న టువంటి కార్మికుల పైన చేయి చేసు కోవడం మంచి పద్ధతి కాదన్నారు. వెంటనే ప్రభుత్వం ఆవ్యక్తిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ,మండల ప్రధాన ఉపాధ్యక్షులు గొర్ల స్వామి మల్లేష్, మైబూస్ రామకృష్ణ ,కృష్ణ, కుర్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరణ



నవతెలంగాణ- కందనూలు

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదు దారుల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ జిల్లా అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల దరఖాస్తులను ఆయన స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించిన 20 దరఖాస్తులను ఆయన స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు.ధరణి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను నేరుగా అప్పటికప్పుడే జిల్లా కలెక్టర్ పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) మను చౌదరి, పిడి డిఆర్డిఏ నర్సింగరావు, సిపిఓ భూపాల్ రెడ్డి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18న ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలో ఈనెల 18న బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూ రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్ తెలిపారు.ఈనెల 17న నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనం వాయిదా వేసి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశానుసారం ఈనెల 18న నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సోమవారం సాయంత్రం కేజీబీవీ పక్కన గల స్థలాన్ని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడానికి వారు స్థల పరిశీలన చేశారు. 18 న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, బిఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడిగా గౌరీ కుమార్ నియామకం

నవతెలంగాణ- తాడూర్

బీఆర్ఎస్ పార్టీ తాడూరు మండల యువజన విభాగం అధ్యక్షుడిగా మండల మాదారం గౌరీ కుమారుడు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నియమించారు. సందర్భంగా గౌరీ కుమార్ మా ట్లాడుతూ నా బాధ్యత ఉంచి మండల యువజన నాయకుడు అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి బలోపేతం కోసం కష్టపడి పనిచేసి తెచ్చుకోవాలి ఎమ్మెల్యే అతనికి సూచించారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యారా రమేష్ ,ఎంపీపీ శ్రీదేవి తిరుపతిరెడ్డి ,అనిల్ రెడ్డి ,సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొడ్డు రవణ, అభి నరేష్ ఎర్రోళ్ల మహేష్ తదితరులు ఉన్నారు.

నాటు సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



నిషేధిత నాటు సారాను విక్రయించడానికి తరలిస్తున్న వ్యక్తిని అదుపోలికి తీసుకొని ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరచుకోవడం జరిగిందని ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పరిధిలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా గోపాల్‌నగర్ తాండ నివాసి. బిచ్య తన ద్విచక్ర వాహనముపై 12.5 లీటర్ల నాటు సారాను తరలిస్తుండగా పట్టుకొని అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకొని అచ్చంపేట తహశీల్దార్ జే. కృష్ణయ్య ముందు బైండోవర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ కుమార్, కానిస్టేబుల్ ఉషారాణి పాల్గొన్నారని తెలిపారు.

రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం...

నవతెలంగాణ -కందనూలు



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు రంగస్వామి లు డిమాండ్ చేశారు సోమవారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు పేరుతో రైతుల నుండి ధాన్యాన్ని తీసుకుంటున్నారని వాటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. రు. పిడుగులు పడి చనిపోయిన ఆవులు గొర్రెలు మేకలకు నష్టపరిహారం చెల్లించాలని 57 సంవత్సరాలు పైబడిన వారికి రైతు బీమాను అమలు చేయాలని సకాలంలో బ్యాంకు రుణాలు చెల్లించిన వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటయ్య నారాయణ గౌడ్ పాండు తిరుపతిరెడ్డి పర్వత్ రెడ్డి బాలా గౌడ్ లక్ష్మయ్య మల్లయ్య గౌడ్ మద్దేల చంటి తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు - మనబడి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యను బలోపేతం చేయడానికి, పాఠశాలల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలలో శంకుస్థాపన పనులకు ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు శ్రీకారం చుట్టారు. ఎంపీయుపిఎస్ టంగాపూర్ స్కూల్‌లో 6 గదుల నిర్మాణం, వివిధ సదుపాయాల కల్పన కోసం 1 కోటి రూపాయలు, ఎంపీపిఎస్, ఎంపీడిఓ పాఠశాలలో 4 గదుల నిర్మాణం వివిధ పనుల కోసం 85 లక్షల రూపాయలు, జిల్లా పరిషత్తు బాలికల పాఠశాలలో డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్, నీటి, కరెంట్ సదుపాయాలు, ఇతర పనుల కోసం 91 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, జెడ్పీటీసీ మంత్రియా నాయక్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ బలుస అరుణ,ఉపాధ్యాయులువెంకటేశ్వర శర్మ,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



ఆలయాలను దర్శించుకున్న.. కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి



అలంపూర్ : జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలను కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి సీన్ డ్రం, తెలంగాణ టూరిజం ఎంఎషి. మనో హర్, ఈడీ శంకర్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ ఆలయ మర్యా దలతో సాదర స్వాగతం పలికి, ఉభయ ఆలయాల్లో దర్శనాలు చేయించారు. అనంతరం టూరిజం హెూటల్ వద్ద మొక్కలు నాటారు. అలంపూర్ ఆలయాల అభివృద్ధికి, ఈ ప్రాంత ఆర్థిక వనరులను పెంపొందించేందుకు ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు రాష్ట్ర ప్రభుత్వాలు చక్కటి ఆలోచనతో ముందుకు వెళుతున్నాయని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్ర పర్యటక శాఖ నుంచి మరింత తోడ్పాటును అందిస్తామన్నారు. ఆలయ ప్రాధాన్యత దేశవ్యాప్తంగా ప్రాచుర్యాన్ని పొందేందుకు కేంద్ర పర్యాటక శాఖ తమవంతు సహకారాన్ని అందిస్తుందని అన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్



ధరూర్ : ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అపూర్వ్ చౌహాన్ అధికారులు, తాహసీల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 46 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్ కు సంబంధించి మూడు దరఖాస్తులు , భూ సమస్యల పై 39 దరకాస్తులు , భూ సర్వే కు సంబంధించి రెండు దరఖాస్తులు , తదితర సమస్యలపై రెండు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు . పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తాహసీల్దార్‌లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీఓ రాములు , ఏఓ యాదగిరి , సూపరింటెండెంట్ రాజు , మదన్‌మోహన్ ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్

ధరూర్ : కాకతీయ ఉన్నత పాఠశాల విద్యార్థులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)అపూర్వ్ చౌహాన్ సోమవారం అభినందించారు. గద్వాల పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో 2022 -23లో 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత చదువుల్లోర్యాంకులు సాధించాలన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీకాంత్ జోషి, రాముడు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పని ప్రదేశంలో హాజరు పట్టిక ఉండాలి



ఊట్కూర్ : ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేసే ప్రదేశంలోని హాజరు పట్టిక ఉండాలని అంబుడ్స్‌మెన్ నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బిజ్వార్, మొగ్దుంపూర్, ఎర్గట్‌పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల ప్రదేశాలకు చేరుకొని పరిశీలించారు ఈ సందర్భంగా అంబుడ్స్‌మెన్ మాట్లాడుతూ పని ప్రదేశంలో వసతులు కల్పించాలని సూచించారు. కనీసం 8 గంటలు పని చేస్తే సరాసరి వేతనం వస్తుందని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ శ్రీనివాస్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్‌ల తనిఖీ



ధన్వాడ : పట్టణంలోని రామలింగేశ్వర, గణేష్ ఫర్టిలైజర్ షాప్‌లను ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ఏఓ ప్రదీప్‌లు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.షాప్‌లలో నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. అలాగే సరైన ధ్రువపత్రాలు కలిగి ఉన్నారా లేదా అని విత్తన ప్యాకెట్స్, ఎరువులు, బిల్ బుక్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ మాట్లాడుతూ... రైతులకు నాసిరకం విత్తనాలు, ఎరువులు విక్రయించి మోసం చేస్తే షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.నాసిరకం విత్తనాలు విక్రయించి పట్టుబడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయనున్నట్లు తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ప్రతి ఒక్కరూ రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రైతులు కూడా విత్తనాలు, ఎరువులు కొనేముందు తప్పకుండా రసీదు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరిక

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల్ తాలూకా మదనపల్లి గ్రామస్తులు స్వచ్ఛందంగా తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం బీఎస్పీ పార్టీలో చేరారు. 50 మందికి పైగా బీఎస్పీలో చేరి బహుజన రాజాధికారం కోసం తమ వంతు సహాయం చేస్తామని, ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్ఎస్పీ సార్ వెంటే ఉంటామని బీఎస్పీలో చేరారు.ఈ కార్యక్రమంలో. బీఎస్పీ జిల్లా ఇన్చార్జి ఎంజీ కృష్ణ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు , రాంబాబు, గద్వాల్ నియోజకవర్గ బీఎస్పీ వైస్ ప్రెసిడెంట్ అల్లపాడు గోపాల్ రెడ్డి. గద్వాల్ బీఎస్పీ సెక్రెటరీ. చింతరేవుల ముని,బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.



హామీలు నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం : రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్



నారాయణపేటటౌన్ : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ అన్నారు. సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవాలయ ఆవరణలో సోమవారం ఆయన ప్రారంభించారు. జిల్లాలోని సీపీఎం కార్యకర్తలకు ప్రస్తుత రాజకీయ అంశాలపై శిక్షణ ఇచ్చారు. కేంద్రంలో పాలకులు తమ అనియులకు దేశ సంపదను చౌకగా అమ్మేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే, బ్యాంకింగ్, బొగ్గు, ఎల్ఐసీలను విక్రయి ంచేందుకు ఓ శాఖనే ఏర్పాటు చేశారన్నారు. మత రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. రైతుల రుణమాఫీ పూర్తి స్థా యిలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం లేదని విమర్శించారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులలో సీపీఎం పేట జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామారెడ్డి, జిల్లా వర్గ సభ్యులు గోపాల్, బలరాం, పీ.ఆంజనేయులు మాట్లాడారు. ఈ శిక్షణ తరగతులు మంగళవారం వరకు జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు జేసీ శివకుమార్, కాశప్ప, నరహరి, బొమ్మను పాడు బలరాం, హనుమంతు, మోహన్, వెంకటప్ప పాల్గొన్నారు.

నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి

- జెడ్పీ చైర్‌పర్సన్ కే. వనజఆంజనేయులుగౌడ్

నారాయణపేట టౌన్ : పూర్తికాని పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ కె. వనజాంజనేయులు గౌడ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో రెండవ స్టాండింగ్ గ్రామీణ అభివృద్ధి కమిటీ, నాల్గవ స్థాయి స్టాండింగ్ కమిటీ విద్యా, వైద్య సేవలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జెడ్పీ చైర్‌పర్సన్ కె. వనజఆంజనేయులు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా చైర్పర్సన్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా 2023 - 24 సంవత్సరానికి రూ.28 లక్షల మొక్కలను నాటడానికి తయారు చేసిన ప్రణాళికను విజయ వంతం చేయాలని అన్నారు. ధన్వాడ మండలంలోని కొన్ని నర్సరీ లలో మొక్కలు బ్యాగ్ లోనే ఎరువు , మట్టి సరిగా లేని కారణంగా చనిపోతున్నాయని మట్టిని సరిచేసి ఎరువులు వాడాలని డీఆర్డీఏ పీడీని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనుల దగ్గర టెంట్లు, నీరు, ప్రాథమిక చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. బృహత్ ప్రకృతి వనాలు 55 లో మిగిలిన 10ని 10 రోజుల్లో పూర్తి చేయాలని వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. తెలంగాణ క్రీడ ప్రాంగణాలను 336లో పూర్తికాని 2ను ఈ నెలాఖ రులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఎంట్రలో భాగంగా ఇంకా మిగిలిపోయిన ట్యాంకులను జూన్ నెలకి పూర్తి చేయాలని మంజూరైన నెలల్లో పూర్తికానివి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నాలుగో స్థాయి సంఘ సమావేశం లో విద్యా మరియు వైద్య సేవలు గురించి మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడత 174 పాఠశాలల్లో ఇదివరకు పూర్తికాని 127 పాఠశాలలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం 74 వచ్చిందని విద్యాశాఖ వారు తెలిపారని వచ్చే విద్యా సంవత్సరానికి 10వ తరగతి ఉత్తీర్ణత 10 జీపీఏ తీసుకురావాలని సూచించారు. ఆరోగ్య శాఖ విషయంలో కంటివెలుగులో భాగంగా కంటి అద్దాలు అవసరమైన వారందరికీ గడువు లోపల అందించాలని అధికారులను ఆదేశించారు. వడదెబ్బ తగిలిన వారికి చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన సదుపాయాలు కల్పించాలని,ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓపీని పెంచాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆపరేషన్ థియేటర్లు శుభ్రంగా ఉంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు వచ్చే రోగులకు సరైన చికిత్సలను అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, మాగనూరు జెడ్పీటీసీ వెంకటయ్య, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ గౌని సురేఖ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన





నారాయణపేట టౌన్ : నారాయణపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి సోమవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కోయిలకొండ మండలంలోని దమాయపల్లె బ్రిడ్జి, గార్లపాడు బీటి రోడ్డు పనులకు రూ.2 కోట్ల 46 శంకుస్థాపన, గార్లపాడు తిరుమల బ్రిడ్జి, బీటీ రోడ్డు రెన్యువల్ రూ.6 కోట్ల 33 లక్షలతో శంకుస్థాపన చేశారు. కేశవపూర్‌లో రూ.20 లక్షలతో హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. పారుపల్లిలో రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ కార్యాలయంకు శంకుస్థాపన , మీ సేవ కేంద్రం ప్రారంభోత్సవం చేశారు. కోయిలకొండ మండల కేంద్రంలో సీఎం కప్పు క్రీడలు ప్రారంభించారు. షేర్ వెంకటాపూర్ గ్రామంలో రూ. 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అంకెలలో హెల్త్ సెంటర్ రూ.20 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , యువకులు పాల్గొన్నారు.

మరికల్ :మరికల్ నుంచి రామకిష్టపల్లి వరకు ఆర్ అండ్‌బీ రోడ్డు పనులకు నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిరియాడికల్ రెన్యువల్ కింద రూ.3.13 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం వెంకటాపూర్ గ్రామంలో ,తీలేరు పీఏసీఎస్ సొసైటీ వ్యవసాయ గోదాంకు భూమిపూజ,పెద్ద చింతకుంట గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ , యూత్ బిల్డింగ్ , గ్రంథాలయ భవనానికి భూమిపూజ, మహిళా సమాఖ్య భవనంలతో పాటు మండల ంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖరెడ్డి, నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కే మల్లేష్, వైస్ ఎంపీపీ రవికుమార్, మరికల్ గ్రామ సర్పంచ్ కె గోవర్ధన్, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ కళావతమ్మ, పీఏసీఎస్ చైర్మన్ జి రాజేందర్ గౌడ్, సంపత్ కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లంబడి తిరుపతయ్య ప్రధాన కార్యదర్శి వై కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రాజమూరు కొండారెడ్డి, జి జగదీష్, బసంతు, అశోక్ కుమార్, లంబడి రాములు, జీ. రాజేష్, విజయ్ కుమార్ రెడ్డి, సురటి చంద్రశేఖర్, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు, గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పాల్గొన్నారు.

పేలని తుపాకులు.. తుప్పు పట్టిన ఫిరంగులు



వనపర్తి రూరల్ : ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్లో ఆత్మ గౌరవ సభ నిర్వహించిన నాయకులు పేలని తుపాకులు.. తుప్పు పట్టిన ఫిరంగులని వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి ఇక్కడికి వచ్చి ఆత్మగౌరవ సభ పెట్టడం ఏమిటని.. వాళ్ల నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని అక్కడ చేతకాక ఇక్కడికి వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. సామాన్య స్థాయి నుంచి వేలకోట్ల వ్యాపారాలు ఎక్కడినుంచి వచ్చాయని ప్రశ్నించారు. బ్యాంకులో టైపిస్ట్ గా పని చస్తున్న టువంటి వ్యక్తిని మంత్రిగా చేసిన ఘనత కేసీఆర్ అని, డీకే అరుణ, జూపల్లి తెలంగాణకు అన్యాయం చేశారని ప్రొటెన్షియల్ బ్యాంకు ను ముంచిన ఘనత మీకే దక్కుతుందని అన్నారు. అవకాశం ఇచ్చినవారికి వెన్నుపోటు పొడిచావని, అధికారంలో ఉన్నప్పుడు గుడిపల్లి, పాలమూరు ఎందుకు తీసుకు రాలేదని ప్రశ్నించారు. 40 టీఎంసీల నీళ్ల వనపర్తికి చిన్నారెడ్డి హయాంలో తెచ్చారని అంటున్నారు.. మంచినీళ్ల ఇవ్వలేని చిన్నారెడ్డి భూములకు నీళ్ల ఎక్కడి నుంచి తెచ్చారని ప్రశ్నించారు. పాలమ్ముకునే నాయకునికి వేలకోట్ల రూపాయలు ఎక్కడివని బుడ్డలమ్మే నాయకుడిని జెడ్పీ చేశాడని సర్పంచ్‌గా గెలవలేని నాయకుని వేలకోట్ల పనులెక్కర్ నుంచి వచ్చాయని అన్నారు. అభివృద్ధి మేమే చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అభివృద్ధి అంటే నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం అది మంత్రి నిరంజన్ రెడ్డి చేసి చూపించాడని ఓడిపోయిన పర్వాలేదని, ప్రజలను ఒప్పించి రోడ్డు వైండింగ్ చేశారని జిల్లాకు మెడికల్ కాలేజ్ ఇంజినీరింగ్ కాలేజీ తెచ్చారన్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా లేనటువంటి ఫిషరీస్ సైన్స్ కాలేజీ ను పెబ్బేరు తెచ్చి ప్రతిఫలం నిరూపించుకున్నారని కే ఎల్ ఐ కాలువల ద్వారా నీళ్ల తేనటువంటి మీరు 82 రోజులు నిద్రలు చేసి ద్వారా నీళ్ల తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ రమేష్‌గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ధర్మానాయక్ కొళ్ల వెంకటేష్ ,గంధం పరంజ్యోతి, గులాం ఖాదర్ కౌన్సిలర్ ఇంగ్లం తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

'పాటకు పట్టాభిషేకం' ను విజయవంతం చేయండి

వనపర్తి : ఈ నెల 27, 28 తేదీలలో దాచే లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్ లో జరిగే పాటకు పట్టాభిషేకం, కవి సమ్మేళనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని స్టీరింగ్ కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పట్టణ ప్రముఖ వైద్యులు డా.మురళీధర్ విడుదల చేశారు. తెలంగాణ సాహితి, ప్రజానాట్యమండలి ,తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వనపర్తిలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక స్పృహ కల్గిన పాటలు, కవిత్వం తో కూడినదిగా ఉండాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని పాటలు పాడే గాయకులు, కవులు తమ పేర్లను ఈ నెల 20 తేదీ నాటికి నమోదు చేసుకోవాలని కోరారు. సెల్:9490206137,93983160570,9701141102, 80968 0339 3కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ గౌరవం అధ్యక్షుడు గంధం నాగరాజు, అధ్యక్షులు డీ. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి రా జారాం ప్రకాష్, ప్రచార కార్యదర్శి చీర్ల నాగేంద్రం, గాయకులు సత్తార్ ఉన్నారు.



క్రీడలు ప్రారంభం



ఆత్మకూరు : ఆమరచింత పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల గ్రౌండ్ నందు సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ సీఎం కప్ క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపిం చేందుకు ఈ క్రీడలు ఎంతగానో ఉపయో గపడతాయని పేర్కొన్నారు. కబడ్డీ, వాలీబాల్, కోకో, పోటీలు మూడు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలి పారు.15 ఏళ్ల నుంచి 37 లోపు ఉన్నయువతీ యువకులు పాల్గొన వచ్చునని పేర్కొన్నారు. మదనపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్పు క్రీడలను మండల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ నరేందర్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమండల అభివృద్ధి అధికారి నాగేంద్రం, స్థానిక ఎస్సై మురళి, జెడ్పీటీసీ కృష్ణయ్య ,ఎంపీపీ పద్మావతమ్మ, తాహసీల్దార్ షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో జ్యోతి, మున్సిపల్ కమిషనర్, ఎం.ఈ.ఓ తదితరులు పాల్గొన్నారు.

రూ.2.50లక్షల వితరణ



మరికల్ : మండల కేంద్రంలో సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి మరికల్ యువకమండలి ప్రారంభోత్సవానికి విచ్చేసిన సందర్భంగా యువకమండలి గ్రంథాలయ ఫర్నిచర్, రాక్స్ స్టడీ టేబుల్స్ తదితర సామగ్రీ కోసం సోమవారం మాజీ యువక మండలి అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో రూ. 2.50 లక్షలు మంజూరు ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మాజీ యువకు మండల అధ్యక్షులు ఆంజనేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి యువక మండలి అధ్యక్షులు, కార్యనిర్వాహక కార్యదర్శి ,యువకుల మండల కార్యవర్గ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే



ఊట్కూర్ : మండలంలోని ఎడవెల్లి గ్రామంలో సోమవారం జరిగిన వివాహ వేడుకల్లో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టాలను.. ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలి



ధన్వాడ : ఉపాధి హామీ చట్టాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథ జిల్లా నాయకులు జీ. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం పాతపల్లి చెరువులో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల దగ్గరకు చేరుకొని ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు కూలీ రూ.600లు చెల్లించాలన్నారు. 200 పనిదినాలు కల్పించాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని అన్నారు. కూలీలకు పనిచేసిన రెండు వారాల్లో డబ్బులు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. పనిప్రదేశంలో కూలీలకు టెంట్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాములు, పద్మ , అనిత తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పెండింగ్లో పెట్టొద్దు : ఎస్పీ



నారాయణపేట టౌన్ : ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా చట్ట ప్రకారంగా వెంటనే పరిష్కరి ంచాలని ఎస్పీ ఎన్. వెంక టేశ్వర్లు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాల యంలో నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రా మాల నుంచి 6 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలతో ఎస్పీ ఫోన్ ద్వారా మాట్లాడుతూ పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వహించి ప్రజలకు సరైన న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

కొత్తకోటలో మదర్స్ డే..

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బన్నీ డాన్స్ అకాడమీలో మదర్స్ డే సందర్భంగా డాన్స్ విద్యార్థుల తల్లులను పిలిచి బన్నీ మాస్టర్ ఆధ్వర్యంలో మదర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా కేక్ కట్ చేసి మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తమ పిల్లలు నేర్చుకున్న డాన్స్‌ను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.